పేదల సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి



చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే కశిరెడ్డి

కల్వకుర్తి, జనవరి 8 : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలానికి సంబంధించిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అతి త్వరలో అమలవుతాయన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు సీఎం కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సత్యనారాయణస్వామి వ్రతాన్ని ఎమ్మెల్యే దంపతులు ఆచరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్, నాయకులు చింతల రమణారెడ్డి, ఆనంద్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, రాంరెడ్డి, రాములు భూపతిరెడ్డితది తరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పరిశీలన

కల్వకుర్తి, జనవరి 8 : మున్సిపాలిటీలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను సోమవారం సీడీఎంఏ జేడీ శ్రీధర్ పరిశీలించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల పొందుపర్చే విధానంపై డాటా ఎంట్రీ ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, కమిషనర్ అశ్రిత్‌కుమార్, వార్డుసభ్య లుసై దులుగౌడ్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

కల్వకుర్తి రూరల్, జనవరి 8 : పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం త్రివేణి విద్యాలయం 2003-04 పదో తరగతి విద్యార్థులు ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను వారు శాలువాలతో సత్కరించి మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులువెం కట్‌గౌడ్, విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

విద్యా నైపుణ్యాలు పెంపొందించాలి

కల్వకుర్తి రూరల్, జనవరి 8 : ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాలను పెంపొందించాలని ఎంఈవో బాసునాయక్ సూచించారు. సోమవారం మండలంలోని ఎంగంపల్లి, సత్యసాయినగర్ ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాలలో 'తొలిమెట్టు' విధానాన్ని అమలు చేయాలన్నారు. విద్యార్థులు నిత్యం పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. ఆయనతో పాటు పాఠశాల ఉపాధ్యాయులుతది తరులు ఉన్నారు.

పోలీస్ ప్రజావాణికి 9 ఫిర్యాదులు



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ

నాగర్‌కర్నూల్, జనవరి 8: నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయానికి సోమవారం తొమ్మిది ఫిర్యాదులు అందాయి. ఈసందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదులను ఎప్పటికప్పుడుపరి ష్కరించాలనిఆ యా ప్రాంతాల పోలీస్ అధికారులను ఆదేశించారు.

లూయిస్ బ్రెయిలీ జయంత్యుత్సవం

అచ్చంపేట, జనవరి 8: పట్టణంలోని వలపట్ల రోడ్డులోని మేరుసంఘం భవనంలో సోమవారం లూయిస్ బ్రెయిలీ 215వ జయంత్యుత్సవాలను నేషనల్ అంధుల ఫెడరేషన్ బ్రాంచ్ నాగర్‌కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నేటితరం యువత, విద్యార్థులు డాక్టర్ లూయిస్ బ్రెయిలీ సాధించిన అద్భుతాలను ఆదర్శంగా తీసుకోవాలని, జీవితంలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షురాలు గాయత్రి, ప్రధాన కార్యదర్శి జగదీశ్, కోశాధికారి నాగరాజు, వైష్ణవి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఎన్ ఎఫ్‌బీ రాష్ట్ర అధ్యక్షుడు వీరరాఘవన్, గణేశ్, రాజేందర్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, ఎస్టీయూ అధ్యక్షుడు సుదర్శన్, మాతృభూమి ర మాకాంత్, అంధుల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మ ధు, రాములు, మాధవులు పాల్గొన్నారు.

SHRIRAM Finance వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	TS31-2138	MAHINDRA 475 DI BHOOMIPUTRA BS III	2015
2	TS12UB5109	EICHER PRO 1049 C CAB & CHASSIS BSIV	2017

పై వాహనాలు తేది : 09-01-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
H.No. 9-47,9-48,9-49, 1st Floor, Vasavi Padmavathi Complex, పుల్లారెడ్డి హాస్పిటల్ ప్రక్కన, నాగర్‌కర్నూల్. 9542518656

ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- కలలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, జనవరి 8 : ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ధరణిలో 20 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. విద్యాశాఖకు 2, పంచాయతీ రాజ్ శాఖకు 1 చొప్పున దరఖాస్తులు వచ్చాయని ఆయా శాఖధికారులు వెంటనే సమస్యలను విశ్లేషించడానికి కృషి చేయాలని కలెక్టర్ చెప్పారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు అందించే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచొద్దని, ఇదే విషయాన్ని మండల, గ్రామ స్థాయిలో ఉన్న అధికారులకు సైతం తెలియజేసి అక్కడికక్కడే ప్రజల ఫిర్యాదులను పరిష్కరించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ వారం సైతం ఎప్పటిలాగే భూములకు సంబంధించిన సమస్యలు, ఉద్యోగం, ఉపాధి, పెన్షన్ మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కు మార్ దీపక్, డీఆర్‌డీవో నర్సింగ్ రావు, డీడబ్ల్యూవో అధికారిణి వెంకటలక్ష్మి, ఎస్సీ, బీసీ వెల్ఫేర్ అధికారులు రాంలాల్, శ్రీధర్, అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.

సామర్థ్యం మేరకు మిల్లింగ్ చేయాలి

జిల్లాలోని రైస్ మిల్లర్లు మిల్లింగ్ సామర్థ్యం మేరకు మిల్లింగ్ చేసి కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిన బి య్యాన్ని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ సివిల్ సప్లయ్ అ ధికారులను ఆదేశించారు. ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత కుమారి హైదరాబాద్ నుంచి సోమవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సివిల్‌సప్లై అధికారులతో వీసీ ద్వారా సీఎంఆర్ ధాన్యం సేకరణ, ప్రజా పాల న దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియపై సమీ క్షించారు. రైస్ మిల్లర్లు ధాన్యం తీసుకొని మిల్లింగ్ చేయకుండా ఎఫ్‌సీఐకి ఇవ్వక పోవడంతో ఆర్థిక ఇబ్బందులు వస్తున్నాయని, జనవరి 31 వ తేదీలోగా ఆయా జిల్లాల వారీ గా ఇవ్వాల్సిన బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అందించే విధంగా కార్యాచరణ చేపట్టాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. ఎక్కడైనా పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తున్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సివిల్ సప్లై అధికారులను ఆదేశిస్తూ రైస్ మిల్లులు తమ సామర్థ్యం మేరకు మిల్లింగ్ చేసి ఏరోజుకు ఆరోజు ఎఫ్‌సీఐకి బియ్యం పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేసే మిల్లులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాపాలన దరఖాస్తుల డిజిటలైజేషన్ చేసే ప్రక్రియ జిల్లాలో సజావుగా కొనసాగుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి సివిల్ సప్లై కమిషనర్ హాన్, ఇతర కార్యదర్శులు పాల్గొనగా జిల్లా నుంచి అదనపు కలెక్టర్ సీతారామరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్‌పాల్గొన్నారు.

ప్రజావాణి ద్వారా ఫిర్యాదులుసీ స్వీకరిస్తున్న దృశ్యం

యువతము ందడుగు

- కుడికిళ్లలో సంపూర్ణ మద్యనిషేధానికి కంకణం
- సారా బాటిళ్లను పట్టుకున్నవైనం

దాడులుని ర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

కొల్లాపూర్, జనవరి 8 : సంపూర్ణ మద్యపాన నిషేధానికి యువత ముందడుగు వేసింది. మండలంలోని కుడికిళ్ల గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం కోసం కంకణం కట్టుకున్నారు. చుట్టూ పక్కల తండాల్లో నుంచి బాటిళ్లలో సారాను గ్రామానికి తీసుకొచ్చే గిరిజన మహిళలను కట్టడిచేస్తే సంపూర్ణంగా మద్యనిషేధం అమలుకానున్నదని యువకులు సమాలోచన చేసి ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. సారా తాగిన వారు అనారోగ్యానికి గురై కుటుంబాలు వీధిపాలవుతున్నాయని విచారం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధానికి రాజకీయ నాయకులెవరూ సహకరించరని యువకులు చెబుతున్నారు. రాజకీయాలకతీతంగా గ్రామంలో సంపూర్ణ మద్యపానని షేధం విధించేందుకు పోలీస్, ఎక్సైజ్‌శాఖల అధికారులను త్వరలో గ్రామానికి ఆహ్వానించి వారి సహకారాన్ని తీసుకోవాలని యువత నిర్ణయం తీసుకున్నది. ఇదిలా ఉండగా ఆదివారం రాత్రి ఓ తండానుంచి ఓ వ్యక్తి బ్యాగ్‌లో సారా బాటిళ్లను తీసుకొని రావడంతో యువకులు పట్టుకున్నారు. సారా బాటిళ్లను గ్రామం నడిబొడ్డున ఉంచి ఇకపైగ్రా మానికి సారా తీసుకొస్తే భారీ జరిమానా విధిస్తామని యువకులు హెచ్చరించి వ్యక్తిని వదిలేశారు.

ఎక్సైజ్ అధికారుల ముమ్మర దాడులు

- 84 లీటర్ల సారా, 1,565 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం
- 646 కిలోల నల్లబెల్లం, 220 కిలోల ఆలం సీజ్ • 15 మందిపై కేసు నమోదు

నాగర్‌కర్నూల్, జనవరి 8 : నాగర్‌కర్నూల్ జిల్లా ఎక్సైజ్ అధికారులు సోమవారం ముమ్మరంగా దాడు లు నిర్వహించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని కల్వకుర్తి, అచ్చంపేట, తెలకపల్లి సర్కిళ్ల పరిధిలో దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా 84లీటర్ల సారా, 1565లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. అదేవిధంగా 646కిలోల నల్లబెల్లం, 220 కిలోల ఆలం సీజ్‌చేసి 15మందికిపై కేసు నమోదు చేసినట్లు సూపరింటెండెంట్ ప్రదీప్‌రావు తెలిపారు. అరెస్టు చేసిన వారిని బైండోవర్ చేసి అలవాటుపడిన నేరస్తులను పీడీ యాక్ట్ ప్రయోగిస్తామన్నారు. మహబూబ్‌నగర్ ఎన్‌ఫోర్స్‌మెంట్, స్టేట్ టాస్క్‌ఫోర్స్, జిల్లా టాస్క్‌ఫోర్స్‌తో పాటు అచ్చంపేట, కల్వకుర్తి, తెలకపల్లి పోలీసులు ఈ దాడుల్లో పాల్గొన్నారు.

బోధనలో నూతనవ్యూహాలకు పదును పెట్టాలి

నాగర్‌కర్నూల్‌లో శిక్షణలో మాట్లాడుతున్న డీఈవో

- డీఈవో గోవిందరాజులు

నాగర్‌కర్నూల్/బిజినేపల్లి ,జనవరి 8: సబ్జెక్టు బోధనలో ఉపాధ్యాయులు నూతన వ్యూహాలకు పదును పెట్టి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీఈవో గోవిందరాజులు ఉపాధ్యాయులకు సూచించారు. బిజినేపల్లి బాలుర ఉన్నత పాఠశాల, పాలెం ఉన్నత పాఠశాల, నాగర్‌కర్నూల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఉన్నత పాఠశాలల ఫిజికల్ సైన్స్, మ్యాథ్స్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు డీఈవో గోవిందరాజులు హాజరై మాట్లాడారు. తొలిమెట్టు లక్ష్య, పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులు కార్యక్రమంలో భాగంగా మౌలిక భాషాగణిత సామర్థ్యాలపై చర్చించారు. విద్యాపాఠ్యాంశాలపై సమగ్ర పట్టు సాధించే విధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు పర్చాల్సిన అవసరం ఉందన్నారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని సారించాలని వార్షిక పరీక్షల్లో వచ్చే ప్రశ్నాపత్రాలపై అవగాహన కల్పించాలని డీఈవో సూచించారు. ప్రత్యేక తరగతులు నిర్వహించాలని వారాంతపు పరీక్షల ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తూ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేసేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు కార్యాచరణ ప్రణాళికలు నిర్వహించాలని సూచించారు. పదో తరగతి పరీక్షల్లో జిల్లాను రాష్ట్రస్థాయిలో ముందు నిలపాల్సిన బాధ్యత సబ్జెక్టు ఉపాధ్యాయులపై ఉందన్నారు. అంతకుముందు ఆయన తిమ్మాజిపేట కేజీబీవీని పరిశీలించి పదో తరగతి, ఇంటర్మీడియట్, ఎంసెట్ పరీక్షల్లో కేజీబీవీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చే యాలన్నారు. నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందేలా అధికారులు చొరవ చూపాలని ఆయన సూచించారు.

చెకుముకి సైన్స్ సంబురాలను విజయవంతం చేయాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 8: నాగర్‌కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబురాలను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలో డీఈవో గోవిందరాజులు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తిని వెలికి తీయడానికి, శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించడానికి, శాస్త్రవేత్తలుగా ఎదగడానికి చెకుముకి సైన్స్ సంబురాలు ప్రోత్సహిస్తాయన్నారు. కార్యక్రమంలో సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, జేవీవీ జిల్లా నాయకులు తిరుపతయ్య, వెంకటయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

అర్థమయ్యే విధంగా బోధన చేయాలి

కోడేరు, జనవరి 8 : విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన చేస్తూ ప్రయోగాలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ మానిటరింగ్ అధికారి(ఏఎంవో) షర్ఫొద్దీన్ సూచించారు. మండలంలోని ఎత్తం ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించిన భౌతిక శాస్త్రం కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతో పాటు బోధనోపకరణాలను ఉపయోగిస్తూ ప్రత్యక్ష బోధన చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ప్రశ్నలు వేసి వారి సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎంనిర్మల, రమణయ్య పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

బిజినపల్లి, జనవరి 8 : మండలంలోని పాలెంలో అలివేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాస సందర్భంగా స్వామివారికి అర్చనలు, అభిషేకాలు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు జయంత్‌కుమార్ ఆలయ సిబ్బంది, భక్తులు ఉన్నారు.

తైక్వాండ్‌పంచ్‌లో విద్యార్థుల ప్రతిభ

వెల్దండ, జనవరి 8 : జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో మండల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో సుమన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన తైక్వాండో పంచెస్ హైరేంజ్ బుక్‌ఆఫ్ వరల్డ్ రికార్డులో జేఆర్ తైక్వాండో అసోసియేషన్‌కు చెందిన నలుగురు వెల్దండ విద్యార్థులు ఆఫ్రీన్, శ్రీవాణి, అభినవ్, సాగర్, జహంగీర్ తమ సత్తాను చాటి పలు పతకాలు సాధించారు. దీంతో జయంత్ రెడ్డి, ఎండీ ఖలీల్, నీరటికుమార్ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా రాముడునాయక్

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 8 : ఖైరతాబాద్‌లోని రంగారెడ్డి జెడ్పీ సమావేశ మందిరంలో సోమవారం పీఆర్టీయూ నూతన కార్యవర్గం ఎన్నికైంది. 33జిల్లాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా రాముడునాయక్ ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులుగా అనంతరెడ్డి, రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉమా, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, చంద్రశేఖర్‌తోపాటు పలువురిని ఎన్నుకున్నారు.

దేవనాథ జీయర్ స్వామికి ఘన సన్మానం

అచ్చంపేటటౌన్, జనవరి 8: దేవనాథ జీయర్ స్వామి అచ్చంపేటలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని సోమవారం దర్శించారు. ఈ సందర్భంగా వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆయనను సన్మానించారు. అంతకుముందు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బాలరాజు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఇరుముడిధారణ

లింగాల, జనవరి 8: మండల కేంద్రంలో మణికంఠ స్వామి ఆలయంలో అయ్యప్పభక్తుల ఇరుముడి ధారణ కార్యక్రమాన్ని గురు స్వాములు భగవాన్, శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప భక్తులు ఇరుముడితో ప్రత్యేక వాహనంలో శబరిమల దర్శనానికి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో భక్తులు అశోక్, శ్రీనివాసులు, బాలరాజుగౌడ్, భక్తులు పాల్గొన్నారు.

శ్రీరామనామంతో మార్మోగిన గ్రామాలు

తిమ్మాజిపేటలో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

తిమ్మాజిపేట, జనవరి 8 : అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఇంటింటికీ ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. మండలకేంద్రం, అమ్మపల్లి, పోతిరెడ్డిపల్లిలో సోమవారం ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు వేణుగోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

బల్మూరులో...

బల్మూరు, జనవరి 8: మండలంలోని పోలెపల్లిలో అయోధ్య అక్షింతలను సోమవారం ఇంటింటికీ వెళ్లి వితరణ చేశారు. గ్రామంలో భజనలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హనుమాన్ ఆలయ అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, పాల్గొన్నారు.

పురాతన శివలింగానికి పూజలు

లింగానికిపూ జలు చేస్తున్న భక్తులు

పెంట్లవెల్లి, జనవరి 8 : 43ఏండ్ల కిందట ముంపునకు గురైన 500ఏండ్ల పురాతన శివలింగాన్ని మల్లేశ్వరం గ్రామ ప్రజలు వెలికి తీసి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని మల్లేశ్వరం సమీపంలోని కృష్ణానది తిరుగు జలాల్లో ముంపునకు గురైన 500ఏండ్ల నాటి అగస్త్యేశ్వర స్వామి ఆలయ శివ లింగాన్ని గాయత్రీదేవి పీఠాధిపతి శ్రీకాంతేంద్రస్వామి ఆధ్వర్యంలో వారంరోజులుగా గ్రామస్తులు సొంత ఖర్చులతో పూడికతీసి అగస్త్యేశ్వర ముని ప్రతిష్ఠించిన శివలింగాన్ని వెలికితీశారు. సోమవారం గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ ఈశ్వరికుమారి, గ్రామస్తులు వెంకటేశ్వర్లు, నర్సింహ, బాలరాజు మాట్లాడుతూ త్వరలో స్వామి ఆలయాన్ని దాతల సహకారంతో పునర్నిర్మాణం చేపట్టి పూర్వవైభవం తీసుకొస్తామన్నారు. ఇందులో భాగంగానే శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ప్రముఖ MK హాస్పిటల్, న్యూటౌన్, మహబూబ్‌నగర్ నందు రిసెప్షన్ నిస్ట్, ఫార్మసిస్ట్, హౌస్ కీపింగ్, నర్సింగ్ స్టాఫ్, మరియు సూపర్‌వైజర్ కావలెను. Cell: 8328035779, 9311080108
NT-MBNR

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
Rizee is hiring Sales Executives Female and Male to work in Warangal, Karimnagar and mahabubnagar. Qualification: GRADUATION OR POST GRADUATION, Experience 0-1 year, Basic pay plus, travel expenses and incentives based on Sales done. Please share your resume to hr@rizee.inRizee contact no: 7075448813

To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794

వేతనాలు విడుదల చేయాలి

నాగర్‌కర్నూల్, జనవరి 8: పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని సోమవారం సమగ్ర శిక్ష ఉద్యోగస్తులు డీఈవో గోవిందరాజులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న 750 మంది సిబ్బందికి నవంబర్, డిసెంబర్ నెలలకు సంబంధించిన వేతనాలు నేటికీ అందలేదన్నారు. చాలీచాలని వేతనాలతో కాలం వెల్లదీస్తున్న సీఆర్‌పీలు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కేజీబీవీ, యూఆర్‌సీ, ఐఈఆర్‌పీ మెసెంటర్లకు తమకు వచ్చే జీతం కూడా నెలనెలా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు వెంకటయ్యపాల్గొన్నారు.

13న బండలాగుడు పోటీలు

తాడూరు, జనవరి 8 : మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న స్థలంలో ఈనెల 13న సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు.

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 8 : దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎన్‌పీఆర్‌డీకీ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తరపున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలీశ్వర్, జిల్లా అధ్యక్షుడు గౌతమ్ మాట్లాడుతూ సదరం సర్టిఫికెట్ స్లాట్ బుకింగ్ సంఖ్యను మూడునెలలకు ఒకసారి కోటాను విడుదల చేయాలని, నియోజకవర్గ కేంద్రాల్లో సదరం సర్టిఫికెట్ క్యాంపులను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గౌతమ్, ప్రధాన కార్యదర్శి బాలీశ్వర్ పాల్గొన్నారు.

డాక్టరేట్ పట్ల హర్షం

వెల్దండ, జనవరి 8 : మండలంలోని పోచమ్మగడ్డతండా జీపీ దుబ్బతండాకు చెందిన గిరిజన మహిళ జ్యోతి డాక్టరేట్ పొందడం హర్షణీయమని సోమవారం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ శివరాంనాయక్ అన్నారు. గిరిజనులు అన్ని రంగాల్లోనూ ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జ్యోతికి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు ముగ్గుల పోటీలు

కల్వకుర్తి రూరల్, జనవరి 8 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో లయన్స్‌క్లబ్ ఆ